---

సూరీడు పువ్వా జాబిల్లి నువ్వా చినబోయినావెందుకే మాకంటి చలువా కోనేటి కలువ కన్నీటి కొలువెందుకే

నడిరేయి జాములో తడి లేని సీమలో || సూరీడు ||

బతుకే బరువు ఈ నేలకి కరుణే కరువు ఈ నీటికి వెలుగే రాదు ఈ వైపుకి శ్వాసే చేదు ఈ గాలికి

ఆకాశమే మిగిలున్నది ఏకాకి పయనానికి ఆ శూన్యమే తోడున్నది ఈ చిన్ని ప్రాణానికి

నిదురించెనే నీ తూరుపు నిట్టూర్పే ఓదార్పు

అందాల చిలుక అపరంజి మొలక అల్లాదకే అంతగా పన్నీటి చినుకా కన్నీటి మునక కలలన్ని కరిగించగా

ఏవైపుందో ఏమో మరి జాడే లేదే దారీ దరి ఏమవుతుందో నీ ఊపిరి వేటాడిందే కాలం మరి

ఈ గుండెల్లో గోదావరి నేర్పాలి ఎదురీతనీ నీకళ్లలో దీపావళి ఆపాలి యెద ఖోతనీ

పరుగాపని పాదాలతో కొనసాగనీ నీ యాత్రనీ

శ్రీ వెంకటేశ ఓ శ్రీనివాస నీ మౌనం ఎన్నాల్లయా అల వైకుంఠాన అంత:పురాన ఏ మూల వున్నావయ్య

ఓ నామాల దేవరా ఈ నీ మాయ ఆపరా

శ్రీ వెంకటేశా ఓ శ్రీనివాస నీ మౌనం ఎన్నాల్లయా అల వైకుంఠాన అంత:పురాన ఏ మూల వున్నావయ్య

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy